కేంద్ర పోలీసు బలగాల కవాతు

నార్లపూర్‌లో కేంద్ర పోలీసుల బలగాల కవాతు

నిజాంపేట, ఏప్రిల్ 9 : మండలంలోని నార్లపూర్, నస్కల్ గ్రామాల్లో మంగళవారం స్థానిక పోలీస్ సిబ్బంది, కేంద్ర పోలీస్ బలగాలు సంయుక్తంగా కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ లోకసభ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాల్లో కేంద్ర పోలీస్ బలగాలతో కవాతు నిర్వహించామని, ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతిని కాపాడాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ జంగం శ్రీనివాస్

పెద్దశంకరంపేట, ఏప్రిల్ 9 : భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక శ్రీసరస్వతీ శిశుమందిర్‌లో ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ జయంతి సందర్భంగా ధ్వజారోహణ గావించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మెదక్ విభాగ్ కార్యనిర్వాహక నాగభూషణం, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, ఎం పీటీసీ వీణా సుభాశ్‌గౌడ్, గ్రామపెద్దలు కనకరాజు, దాదిగారి గంగాధర్, కందుకూరి రవీందర్, వేణుగోపాల్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

నర్సాపూర్, ఏప్రిల్ 9 : నర్సాపూర్ పట్టణంలో ఎన్ఎస్‌యూఐ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎన్ఎస్‌యూఐ నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు ప్రభులింగం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని ఓల్డ్ ఏజ్ హోమ్‌లో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభులింగం మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలో ఏ విద్యార్థికి సమస్య వచ్చిన ఎన్ఎస్‌యూఐ ముందు వరుసలో ఉండి పోరాడుతుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి అధ్యక్షుడు రవితేజ, సభ్యులు గోవింద్, మహేశ్, చక్రి తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ ఓల్డ్ ఏజ్ హోమ్‌లో పండ్లు పంపిణీ చేస్తున్న ఎన్ఎస్‌యూఐ సభ్యులు

పండగ పూట విషాదం..

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృతి

పాపన్నపేట, ఏప్రిల్ 9 : వేర్వేరు ఘటనల్లో ఇద్దరు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు.. మామిడి కొమ్మలు తీసుకురావడానికి వెళ్లిన యువకుడు ముందు వెళ్తున్న బైక్‌ను ఢీ కొట్టి మృత్యువాత పడిన సంఘటన పాపన్నపేట మండల పరిధిలోని నార్సింగి గ్రామ శివారులో చోటు చేసుకుంది. పాపన్నపేట పోలీసులు,స్థానికుల కథనం ప్రకారం.. నార్సింగి గ్రామానికి చెందిన ఎరుకల మహేశ్ (21) ఉగాది పర్వదినం సందర్భంగా మామి డి కొమ్మలు తీసుకురావడానికి వెళ్తు ముందు గా వెళ్తున్న బైక్‌ను ఢీ కొట్టడంతో, అక్కడికక్కడే మృతి చెందాడు. మరో బైక్ పై ఉన్న మల్లంపేట యువకుడికి తీవ్రగాయాలయ్యాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా దవాఖానకు తరలించారు. పండుగ పూట నార్సింగి గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి.

చేగుంటలో..

చేగుంట, ఏప్రిల్ 9 : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన మండల కేంద్రమైన చేగుంట వడియారం బైపాస్‌లో మంగళవారం చోటు చేసుకుంది. చేగుంట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన చిక్కుడు నాగభూషణం (50) జాతీయ రహదారి శౌచాలయంలో కూలీ పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. రోడ్డు దాటుతున్న సమయంలో అతివేగంగా వచ్చిన వాహనం ఢీకొట్టడంతోనాగభూషణం అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య మంజుల, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు చేగుంట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాల్‌రాజు తెలిపారు.

బీజేపీలో పలువురి చేరిక

రామాయంపేట, ఏప్రిల్ 9 : మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ సంజీవరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దీపక్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ రాంచంద్రారెడ్డి, కిష్టారెడ్డి, వెంకట్రాంరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కుమ్మరి మహేశ్, పోచమైన మహేశ్‌తో పాటు మరో పది మంది నాయకులు బీజేపీలో చేరారు. ప్రచారంలో భాగంగా మంగళవారం వారందరికీ బీజేపీ కండవా వేసి మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్ని ఎత్తుగడలు వేసినా గెలువదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శంకర్‌గౌడ్, చంద్రశేఖర్, నరేందర్, రాజేంద్ర ప్రసాద్, మహేశ్, వెల్ముల సిద్ధరాములు పాల్గొన్నారు. అనంతరం రామాయంపేటలో ఈనెల 17న జరిగే రామాలయ కల్యాణ వేదికకు హాజరు కావాలని నేతలు ఆహ్వాన పత్రికను అందజేశారు.

నిజాంపేటలో..

నిజాంపేట, ఏప్రిల్ 9 : ఉగాది సందర్భంగా చల్మెడలో గల శ్రీ మల్లికార్జున స్వామిని మంగళవారం మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు దర్శించుకున్నారు. ఆయన వెంట నిజాంపేట జడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్,బీజేపీ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్ ఉన్నారు.

ఉత్సవాల్లో అపశృతి

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 9 : ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం మండల పరిధిలోని గజగట్లపల్లిలో వేంకటేశ్వర దేవాలయం ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. నాలుగు రోజుల పాటు గ్రామంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. సాయంత్రం గ్రామస్తులంతా అలంకరించిన బండ్లను స్వామివారి ఆలయం చుట్టూ తిప్పడానికి సిద్ధంగా ఒక దగ్గర ఉంచారు. ఇంతలో బండ్ల వెనకాల బాణాసంచా కాల్చడంతో ఎద్దులు బెదిరిపోయి బండితో సహా అవి పరిగెత్తాయి. గ్రామానికి చెందిన రెడ్డినర్సింహులు, రెడ్డిమైసయ్యపైకి దూసుకుపోవడంతో వారి ఇరువురి కాళ్లు విరిగిపోయాయి. వారిని మెదక్ ఏరియా దవాఖానకు తరలించారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

వెల్దుర్తి, ఏప్రిల్ 9 : సార్వత్రిక ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడమే లక్ష్యంగా ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి కరుణాకర్ తెలిపారు. ఎన్నికల విధుల్లో భాగంగా మంగళవారం వెల్దుర్తి, మాసాయపేట మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో తిరుగుతూ ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా మద్యం, డబ్బుల రవాణాను అరికట్టడం కోసం ఎన్నికల నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు అధికారులకు సహకరించాలని, నిబంధలనల మేరకు రూ. 50వేల లోపు నగదు, మాత్రమే తీసుకెళ్లాలని, అంతకుమించి డబ్బులు, మద్యం తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చేగుంట మండలం కర్నాల్‌పల్లిలో ఉగాది సందర్భంగా గ్రామ దేవతలకు జల్ల కడువలను తీసుకెళ్తున్న మహిళలు,చిన్నారులు

మెదక్‌లోని వేంకటేశ్వరాలయంలో పంచాంగ శ్రవణం వినిపిస్తున్న వైద్య శ్రీనివాస్ శర్మ

ఘనంగా ఉగాది వేడుకలు

- పచ్చడి వితరణ చేసిన అర్చకులు
- ప్రధాన కూడళ్లలో పంచాంగ పఠనాలు

వెల్దుర్తి/చిన్నశంకరంపేట/మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 9 : ఉగాది పండుగను మంగళవారం జిల్లా కేంద్రంలో ప్రజలు సంబురంగా నిర్వహించుకొని 'శ్రీ క్రోధి' నామ సంవత్సరానికి ఘనం స్వాగతం పలికారు. ఈ ఏడాదంతా సుఖసంతోషాలతో ఉండటంతో పాటు ఆర్థికంగా కలిసి రావాలని ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు.

రామాయంపేటలో..

రామాయంపేట, ఏప్రిల్ 9 : రామాయంపేట పట్టణంలోని ఉగాది నూతన క్రోధినామ సంవత్సర వేడుకలను మండల, పట్టణవాసులు ఘనంగా జరుపుకొన్నారు. మంగళవారం పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ బ్రాహ్మణులతో అయ్యప్ప స్వామికి పూజా కార్యక్రమాలను చేపట్టి పంచాంగ పఠనం చేయించారు. మహంకాళి ఆలయంలో ట్రస్టుబోర్డు చైర్మన్ సరాఫ్ పాండురంగాచారి నేతృత్వంలో అమ్మ వారికి ఉగాది పండుగ సందర్భంగా అభిషేకాలను నిర్వహించి ఉగాది పచ్చడిని భక్తులకు వితరణ చేయించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో అర్చకులు పంచాంగ పఠనాలు చేశారు.

పెద్దశంకరంపేటలో..

పెద్దశంకరంపేట, ఏప్రిల్ 9 : పెద్దశంకరంపేటలో ఉగాది పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. స్థానిక రా మాలయం, మండలపరిధిలోని కమలాపురం హనుమాన్ ఆలయంతో పాటు ఆయా గ్రామాల్లో వేద బ్రాహ్మణులు పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ,ఆలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు, గ్రామ పెద్దలు మురళీపంతులు, కందుకూరి రవీందర్, సుభాశ్ గౌడ్, ఆర్ఎన్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

చిలిపిచెడ్‌లో..

చిలిపిచెడ్,(కొల్చారం) ఏప్రిల్ 9 : శ్రీ క్రోధి నామ ఉగాది సంవత్సరం పురస్కరించుకొని చిలిపిచెడ్,కొల్చారం మండలంలో ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో ప్రధాన ఆలయల వద్ద పంచాంగాన్ని వినిపించారు.

నిజాంపేటలో..

నిజాంపేట, ఏప్రిల్ 9 : మండల వ్యాప్తంగా ప్రజలు క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. పండుగ సందర్భంగా నిజాంపేట, నందిగామ గ్రామస్తులు స్థానికంగా ఉన్న రేణుకాఎల్లమ్మ ఆలయం చుట్టూ ఎండ్ల బండ్ల ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ ప్రధాన వీధుల వెంబడి రథంపై రేణుకాఎల్లమ్మ, జమదగ్ని మహర్షి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు ప్రధాన ఆకర్షణంగా నిలిచింది. స్థానిక హనుమాన్ ఆలయంలో పురోహితులు వేలేటి లక్ష్మణాశాస్త్రి గ్రామస్తులకు పంచాంగ శ్రవణం చేశారు.

నర్సాపూర్‌లో ..

నర్సాపూర్, ఏప్రిల్ 9 : నర్సాపూర్ మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో బీవీఆర్ఐటీ కళాశాల సౌజన్యంతో లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానంలో ఉగాది పండుగను పురస్కరించుకొని పంచాంగ శ్రవ ణం నిర్వహించారు. బీవీఆర్ఐటీ కళాశాల మే నేజర్ బాపిరాజు, పీఏసీఎస్ చైర్మన్ రాజుయాదవ్ పాల్గొన్నారు.

చేగుంటలో..

చేగుంట, ఏప్రిల్ 9 : ఉగాది శ్రీక్రోధినామ సంవత్సర సందర్భంగా చేగుంట,నార్సింగి మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉగాది పండగను ఘనంగా జరుపుకొన్నారు. పలు గ్రామాల్లో శ్రీక్రోధి నామ సంవత్సర పంచాంగ శ్రవణం గావించారు. కర్నాల్‌పల్లిలో ఎడ్ల బండల్లను ఊరేగించారు. మహిళా భక్తులు, చిన్నా రులు గ్రామ దేవతలకు అభిషేకం చేశారు.

నిజాంపేటలో ప్రధాన వీధుల వెంబడి రథంలో రేణుకా ఎల్లమ్మ, జమదగ్ని మహర్షి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

రామాయంపేట మహంకాళి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

నర్సాపూర్‌లో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

వెల్దుర్తి : అందుగులపల్లిలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న గ్రామస్తులు

చిన్నశంకరంపేట : అమ్మవారికి బండ్లను ఊరేగిస్తున్న భక్తులు

పాపన్నపేట : నార్సింగిలో బండ్ల ఊరేగింపు

పెద్దశంకరంపేటలో పంచాంగ శ్రవణం వింటున్న గ్రామస్తులు

చిలిపిచెడ్ : గౌతాపూర్‌లో బండ్లు ఊరేగింపు

చలివేంద్రం ప్రారంభం

చలి వేంద్రాన్ని ప్రారంభిస్తున్న సూర్య నగర్ యూత్ సభ్యులు

తూప్రాన్, ఏప్రిల్ 9 : తూప్రాన్ పట్టణంలోని సూర్య నగర్ వెల్ఫేర్ యూత్ సభ్యులు మంగళవారం తూప్రాన్ తహసీల్ ఎదుట చలి వేంద్రాన్ని ప్రారంభించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పచ్చడి పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో చెలిమెల రామస్వామి, ప్రహ్లాద్, సాయిబాబు, జయరాం, మహేశ్, అర్కల మల్లేశ్, బుడ్డ ప్రశాంత్, కిశోర్, వెంకట్, జానీ, గొల్ల గణేశ్, సన్నీ, సాయి, మధు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దుర్గామాత ఉత్సవాలు

పెద్దశంకరంపేట, ఏప్రిల్ 9 : ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దశంకరంపేటలోని దుర్గాభవానీ జాతర వైభవంగా నిర్వహించారు. దుర్గమ్మ ఆలయం వద్ద మంగళవారం సాయంత్రం జాతర ఉత్సవాల్లో భాగంగా ఎడ్లబండ్ల ఊరేగింపు ఘనం గా నిర్వహించారు. దుర్గమ్మ ఆలయంతో పాటు కేశమ్మ, గంగమ్మ ఆలయాల చుట్టూ మూడు ప్రదక్షిణలు, అనంతరం పోచమ్మగుడి, కొండల రాయుడి గుడి వద్ద రెండు ప్రదక్షిణల బండ్ల ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావడంతో దేవాలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. మండల పరిధిలోని బద్దారం, మల్కాపురం, చీలపల్లి, ఉత్తూలూరు, శివాయపల్లి, మాడ్చెట్‌పల్లి , జూకల్ గ్రామాల్లో దేవాలయాల చుట్లూ బండ్ల ప్రదర్శన నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

పెద్దశంకరంపేటలో బండ్లు ఊరేగిస్తున్న గ్రామస్తులు

మందుబాబులకు అడ్డాగా క్రీడాప్రాంగణం

చిలిపిచెడ్ (కొల్చారం), ఏప్రిల్ 9 : కొల్చారం మండలంలోని సంగాయిపేట గ్రామ క్రీడా ప్రాంగణం మందుబాబులకు అడ్డాగా మారింది. నిత్యం మందుబాబులు విచ్చలవిడిగా చెట్ల నీడలో కూర్చొని మద్యం తాగుతూ ఇష్టారీతిలో సీసాలు పడేస్తూ ధ్వంసం చేస్తున్నారు. ప్లాస్టిక్ గ్లాస్‌లు, ప్లేట్లు క్రీడా ప్రాంగణంలో విచ్చలవిడిగా వేస్తున్నారు. దీంతో క్రీడాకారులు సేదతీరేందుకు అటు వైపు వెళ్తే దారి పొడువునా మద్యం సీసాలే దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకోవాలని క్రీడాకారులు కోరుతున్నారు.

రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టరాదు..

నర్సాపూర్, ఏప్రిల్ 9 : రోడ్లపై వరి ధాన్యాన్ని ఆరబెట్టరాదని ఎస్సై పుష్పరాజ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని రోజుల కింద రోడ్డు మీద పోసిన ధాన్యం కుప్పల వల్ల వెల్దుర్తి మండలం కుకునూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మృతి చెందాడని గుర్తుచేశారు. రోడ్ల మీద పోసిన వడ్ల కుప్పల వల్ల గానీ, ఆరబెట్టిన వడ్ల వల్ల గానీ ఎవరైనా మృతి చెందినా, గాయాలపాలైన చట్టపరంగా శిక్షార్హులు అవుతారని వెల్లడించారు. బీడు భూముల్లో వడ్లను ఆరబెట్టుకోవాలని సూచించారు.

అద్దె ఘనం.. వసతులు శున్యం

- సమస్యల వలయంలో దుబ్బాక సాంఘిక బాలుర గురుకుల పాఠశాల, కళాశాల
- నెలకు రూ.2.27 లక్షలు అద్దె చెల్లించినా సమకూరని వసతులు

నేలపైనే విద్యార్థుల చదువులు

దుబ్బాక, ఏప్రిల్ 9 : బడుగు, బలహీన వర్గాల పేద పిల్లలకు ఉచిత వసతితో పాటు గుణాత్మకమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం గురుకులాలను ఏర్పాటు చేసింది. అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ లక్ష్యం అబాసుపాలవుతున్నది. ఇందుకు నిదర్శనంగా దుబ్బాక సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాల నిలిచింది. అద్దె భవనంలో అరకొర వసతుల మధ్య విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

నెలకు అద్దె భారం .. రూ.2.27 లక్షలు

దుబ్బాక పట్టణ శివారులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో ఓ అద్దె భవనంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కళాశాలను కొనసాగుతున్నది. గతంలో ఈ పాఠశాల మిరుదొడ్డిలో ఉండేది. అక్కడ సరైన వసతులు లేకపోవడంతో దుబ్బాకకు పాఠశాల, కళాశాలను తరలించారు. ఇందులో 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యనందిస్తున్నారు. ప్రస్తుతం సుమారు 475 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. జీ+ప్లస్ వన్ భవనంలో (అద్దె భవనంలో) కొనసాగుతున్నది. ఈ భవనానికి నెలకు రూ.2.27 లక్షలు భారీగా అద్దె చెల్లిస్తున్నప్పటికీ సరైన వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన గదులు లేకపోవడంతో విద్యార్థులకు ఎన్నో రకల సమస్యలకు గురవుతున్నారు. తరగతి గదులు, వసతి గదులు వేర్వేరుగా లేకపోవడంతో ఒకేచోట కొనసాగిస్తున్నారు. తరగతి గదుల్లోనే.. డార్మిటరీ (వసతి)కొనసాగిస్తున్నారు.

నేలపైనే చదువులు

అద్దె భవనంలో ఉన్న ఇరుకైన తరగతి గదుల్లోనే విద్యార్థులు ఓపక్క విద్యనభ్యసిస్తూ, మరో పక్క తమ బట్టలను ఆరబెట్టుకోవడమే గాక అందులోనే నిద్రిస్తున్నారు. బట్టలు గదిలోనే ఆరబెట్టడంతో దుర్గంధం వెదజల్లడంతో పాటు పలు అనారోగ్య సమస్యలకు దారితీస్తున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరగతి గది, వసతి గది ఒక్కటే కావడం సమస్యగా మారింది. కనీసం విద్యార్థులు చదువుకునేందుకు బెంచీలు, డెస్క్‌లు లేకపోవడంతో నేల పైనే చదువులు కొనసాగుతున్నాయి. ఇందులో 475 మంది విద్యార్థులకు కేవలం 12 చొప్పున మరుగుదొడ్లు, స్నానపు గదులు మాత్రమే ఉన్నాయి. స్నానపు గదులకు తలుపులు కూడా లేకపోవడంతో విద్యార్థులకు సమస్యగా మారింది. చలి, వానకాలంలో విద్యార్థులు నేలపైనే నిద్రించడంతో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వసతి గృహానికి అద్దె రూ.2.27 లక్షలు భారీగా చెల్లిస్తున్నప్పటికీ విద్యార్థులకు మాత్రం వసతుల సమకూర్చడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శలు నెలకొన్నాయి. ఈ విషయంపై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

నేలపైనే విద్యార్థుల భోజనం

తరగతి గదిలోనే ఆరబెట్టుకుంటున్న బట్టలు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★గజ్వేల్ టౌన్ మెయిన్ రోడ్, SBI దగ్గర, 161 చ॥గ॥ ఇంటి స్థలం అమ్మబడును. సంప్ర: 8143366630 / 9989554915.
NT-113

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311821-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.